🌐 : www.aknu.edu.in

M : nannayavani@aknu.edu.in

▶ : nannayanewstv

f : Adikavi Nannaya University

✆ : 9701293231

చాళుక్య ద్వారము

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ADIKAVI NANNAYA UNIVERSITY

For Internal Circulation Only

# నన్నయ వాణి

An in-house Weekly Newsletter

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified

గౌరవ సంపాదకులు
ఆచార్య కొప్పిరెడ్డి పద్మరాజు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య గోడి సుధాకర్
కులసచివులు

సంపాదకులు
డా. తలారి వాసు, సహాయాచార్య, తెలుగు శాఖ
పువ్వల ఆనంద్, ప్రజా సంబంధాల అధికారి, కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 4 సంచిక : 36 24-06-2024 పుటలు : 4


## నన్నయ ఆచార్యులకు రూసా ప్రాజెక్టులు



| S.No. | Faculty Name: Principal Investigator | Faculty Name: Co-Investigator | Title of the Research Project & Sanction Order | Sanctioning Authority | Grant Sanctioned |
|---|---|---|---|---|---|
| 1 | Prof. K. S. Ramesh | Nil | "Revealing lives indentures by colonialism with specific reference to Telugu speaking people's migration to south Africa" & Sanction order: RUSA-ANU/AKNU/Research Project-08/Sanction Order/2024 | RUSA 2.0 | 3,00,000 |
| 2 | Prof. Y. Srinivasa Rao | Nil | "Integrated studies for laterite deposits identification and its significance on Palaeo-climate and Palaeo-environmental studies in parts of Prathipadu and Rajahmundry areas, EG District, AP - using RS & GIS" & Sanction Order: RUSA-ANU/AKNU/Research Project-02/Sanction Order/2024 | RUSA 2.0 | 5,00,000 |
| 3 | Prof. K. V. Swamy | Nil | "Groundwater quality in coastal regions of East Godavari district, Andhra Pradesh, India" & Sanction Order: RUSA-ANU/AKNU/Research Project-03/Sanction Order/2024 | RUSA 2.0 | 5,00,000 |
| 4 | Prof. D. Kalyani | Nil | "A Study on Biochemical Composition of Indian Major Carps from different Aquatic Ecosystems in East Godavari District., AP." & Sanction Order: RUSA-ANU/AKNU/Research Project-06/Sanction Order/2024 | RUSA 2.0 | 5,00,000 |
| 5 | Dr. K. Nooka Ratnam | Nil | "Remote Sensing and GIS for Evaluating Urban Growth and Environmental Changes Dynamics for Sustainable Planning and Management - A Study on City of Rajamahendravaram, Andhra Pradesh" & Sanction Order: RUSA-ANU/AKNU/Research Project-01/Sanction Order/2024 | RUSA 2.0 | 5,00,000 |
| 6 | Dr. A. Matta Reddy | Nil | "Identification of microbial populations in soil samples collected at oil rig sites in Godavari Districts" & Sanction Order: RUSA-ANU/AKNU/Research Project-04/Sanction Order/2024 | RUSA 2.0 | 5,00,000 |
| 7 | Dr. P. Vijaya Nirmala | Nil | "Green Synthesis of silver nanoparticles using plant extract and their anti-diabetis and antioxidant activities" & Sanction Order: RUSA-ANU/AKNU/Research Project-05/Sanction Order/2024 | RUSA 2.0 | 5,00,000 |
| 8 | Dr. N. Sajna Raj | Nil | " Impact of English Language usage and Stereotypes in Health narratives Mediated Through Advertisement on Society" & Sanction Order: RUSA-ANU/AKNU/Research Project-07/Sanction Order/2024 | RUSA 2.0 | 3,00,000 |

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఆచార్యులకు రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ (రూసా) ద్వారా ప్రాజెక్టులు మంజూరు అయ్యాయని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. యూనివర్సిటీలో ఆచార్యులకు ప్రాజెక్టు పత్రాలు అందజేసి అభినందించారు. దీనికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేస్తూ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలలోని ఆంగ్ల విభాగానికి చెందిన ఆచార్య కె.శ్రీరమేష్, డా.ఎన్.సజన రాజ్ లకు సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలోని ఆచార్య వై.శ్రీనివాసరావు,ఆచార్య కె.వి.స్వామి,ఆచార్య డి.కళ్యాణి, డా.కె.నూకరత్నం, డా.ఎ.మట్టారెడ్డి, డా.పి.విజయనిర్మల లకు ప్రాజెక్టులు మంజూరు అయ్యాయని తెలిపారు. రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ నిధులతో నిర్వహించే ఈ ప్రాజెక్టులను సమర్థవంతంగా పూర్తి చేసి నూతన విషయాలను సమాజానికి అందించాలని ప్రాజెక్టు ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్స్ కు సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

## 'తూర్పుగోదావరి జిల్లా రాజకీయాలు' పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ ఆచార్య పద్మరాజు

'తూర్పుగోదావరి జిల్లా రాజకీయాలు 1952 - 2022' పుస్తకాన్ని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు ఆవిష్కరించారు. దీనికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేస్తూ 1952లో ఎన్నికలు ప్రారంభమైన నాటి నుండి 2022 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పెద్ద జిల్లాగా పేరొందిన తూర్పుగోదావరి జిల్లా రాజకీయాలను విశ్వవిద్యాలయ రాజనీతిశాస్త్ర విభాగ విశ్రాంత ఆచార్యులు డా.బి.వి.వి.బాలకృష్ణ రచన, సంకలనం చేశారని అన్నారు. యూనివర్సిటీ డా.బి.ఆర్.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ లోని దాతల పుస్తక భాండాగారమైన నన్నయ భారతి, నన్నయ అధ్యయన కేంద్రంలో గ్రంథాలను ఉపయోగించుకుంటూ డా.బి.వి.వి.బాలకృష్ణ పుస్తక రూపకల్పనకు విశేష కృషి చేశారని అభినందించారు. నన్నయ భారతి ద్వారా ఈ పుస్తకాన్ని ప్రచురించడం జరిగిందని అన్నారు.గత చరిత్రను, ఒకనాటి సంఘటనలను విస్మరించకుండా రాబోయే సమాజానికి అక్షరబద్ధం చేసి ఇవ్వగలిగితే చరిత్రలోని లోటుపాట్లు నేటి సమాజానికి మార్గదర్శన మవుతాయని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ మాట్లాడుతూ డెబ్బై ఏళ్ళు పైబడిన రాజకీయ చరిత్ర 'తూర్పుగోదావరి జిల్లా రాజకీయాలు' పుస్తకమన్నారు. దీనిని అక్షరబద్ధం చేసి పరిశోధకులకు మహోపకారంగా నిలిచిన రచయిత డా.బి.వి.వి.బాలకృష్ణ, సహాయకులు నన్నయ భారతి కోఆర్డినేటర్ డా.తలారివాసు ను అభినందించారు. నన్నయ భారతి ప్రారంభ సమయంలో నాటి ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాధరావుగారు గోదావరి జిల్లాలకు సంబంధించిన ఏదైనా అంశాన్ని తీసుకుని ఒక పుస్తకాన్ని తీసుకురావాలని తనకు ప్రేరణ ఇచ్చారని, దీని ప్రచురణ విషయంలో ప్రస్తుత ఉపకులపతి ఆచార్య కె. పద్మరాజుగారు సహకారమందించారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డా.బి.ఆర్.అంబేద్కర్ కేంద్ర గ్రంథాలయ కోఆర్డినేటర్ డా.పి.విజయనిర్మల, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య డి.జ్యోతిర్మయి, ఆచార్య కె.వి.రావు, ఆచార్య నరసింహారావు, నన్నయ భారతి నన్నయ అధ్యయన కేంద్ర కోఆర్డినేటర్ డా.తలారివాసు,ఫ్యాకల్టీ అసోసియేట్ డా.కె.రాజరాజేశ్వరి దేవి తదితరులు పాల్గొన్నారు.

### యోగా కాన్షియస్‌నెస్ ట్రస్ట్‌తో

## నన్నయ ఎంవోయూ



యోగా ఎంవోయూ పత్రాలను మార్చుకుంటున్న అధికారులు

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మరియు సెంటర్స్ ఆఫ్ యోగా కాన్షియస్‌నెస్ ట్రస్ట్ గోదావరి బ్రాంచ్ శ్రీ రాపర్తి రామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా కానవరం మధ్య అవగాహన ఒప్పందం పున:ప్రారంభించామని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. యూనివర్సిటీలో జరిగిన ఈ ఎంవోయు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య కె.పద్మరాజు హాజరయ్యారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, శ్రీ రాపర్తి రామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా కానవరం సెక్రటరీ డా.ఎం.వి.జి.ఎస్.శర్మ ఎంవోయు పత్రాలపై సంతకాలు చేసి వీసీ సమక్షంలో పత్రాలు మార్చుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేస్తూ యోగా కాన్షియస్‌నెస్ ట్రస్ట్ (వై.సి.టి) మరియు నన్నయ యూనివర్సిటీ మధ్య ఎంవోయూ పున:ప్రారంభించామన్నారు. విద్య, పరిశోధనలను ప్రోత్సహించడానికి సంయుక్తంగా పని చేస్తామన్నారు. యోగాలో నాణ్యమైన విద్య మరియు శిక్షణను ప్రోత్సహించడం, ఉమ్మడి సహకార పరిశోధనలు నిర్వహించడం, యోగా అభ్యాసాలు / యోగా చికిత్సలు కాన్షియస్‌నెస్ స్టడీస్‌లో వివిధ పరిశోధన ప్రాజెక్టుల ట్రయల్స్ చేపట్టడం మరియు అంతర్-సంస్థాగత సహకారాన్ని ప్రోత్సహించడం వంటి లక్ష్యాలతో అవగాహన ఒప్పందం కుదిరిందన్నారు. ఇన్సిట్యూట్ సహకారంతో యూనివర్సిటీ పీజీ డిప్లొమా ఇన్ యోగా కోర్సును అందిస్తున్నామని అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య పి.సురేష్ వర్మ, శ్రీ రాపర్తి రామ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగా కానవరం సెక్రటరీ డా.ఎం.వి.జి.ఎస్.శర్మ విశ్వవిద్యాలయ అధికారులు పాల్గొన్నారు.

## నన్నయలో ఘనంగా యోగా దినోత్సవం









ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య కె.పద్మరాజు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి యోగా గొప్పతనాన్ని వివరించారు. శారీరక, మానసిక ఆరోగ్యం అందించే యోగా ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందిందని అన్నారు. దీని మూలాలన్నీ భారత్‌లోనే ఉన్నాయని, వేదకాలం నుంచే భారతదేశంలో యోగా ఉందని తెలియజేసారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం చేసిన సూచనతో జూన్ 21ని 'అంతర్జాతీయ యోగా డే'గా ఐక్యరాజ్యసమితి 2015లో ప్రకటించిందన్నారు. యోగాతో ప్రశాంతత, విశ్రాంతి లభిస్తుందన్నారు. మానసిక ఆరోగ్యం మెరుగయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఆసనం వేసి స్థిరంగా ఉండటం వల్ల శరీర అవయవాలకు మనసుకు మధ్య సమన్వయం మెరుగుపడుతుందని, ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. విద్యార్థులు రోజూ యోగా చేస్తే జ్ఞాపకశక్తి పెరిగే అవకాశం ఉంటుందని, మెదడు చురుగ్గా పని చేస్తుందని చెప్పారు. ఎన్నో ప్రయోజనాలు ఉన్న యోగాను అందరూ ఆచరించాలని సూచించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. యోగాసనాలు చేయడం ద్వారా శారీరక మానసిక రుగ్మతలు దూరమవుతాయని తెలియజేసారు. శ్రీ రాపర్తి రామ ఇన్సిట్యూట్ ఆఫ్ యోగా కానవరం వారి ఆధ్వర్యంలో యోగాసనాల ప్రాముఖ్యత తెలియజేసి, యోగాసనాల ప్రక్రియను నిర్వహించారు. విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు యోగాసనాలలోని మెలకువలు తెలుసుకొని యోగా ప్రాక్టీస్ చేసారు. 108 యోగాసనాలతో నిర్వహించిన జలదీప్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, విశ్వవిద్యాలయ అధికారులు, శ్రీ రాపర్తి రామ ఇన్సిట్యూట్ ఆఫ్ యోగా ప్రతినిధులు డి.ఎస్.ఎన్.రాజు, ఎం.వి.జి.ఎస్.శర్మ, ఎ.శ్యామ్ సుందర్, యోగా డిప్లమా విద్యార్థులు పాల్గొన్నారు.

# సంపాదకీయం



## అక్షరం!

పత్రికంటే కేవలం సమాచారం మాత్రమే కాదని ప్రజాప్రయోజనాలకు ప్రధాన ఆధారమని చాటిన పాత్రికేయ మహర్షి ఈనాడు రామోజీరావుగారు. నిత్య ఉషోదయంతో పత్రికలు సత్యాన్ని నినదించాలని తపించిన తపస్వి. జర్నలిజం ద్వారా తెలుగు వెలుగులు పంచిన యశస్వి.

పత్రికలో ప్రచురించే ప్రతి అక్షరానికి ప్రజా ప్రయోజనాలే పరమావధి కావాలన్న దిశానిర్దేశమే "ఈనాడు" సంకల్పమైంది. వర్తమానాన్ని దాటి చూడగలిగిన వ్యక్తుల సంకల్పాలు ఎన్నో కుటుంబాల్లో దీపాల్ని వెలిగిస్తాయి. పనిలోనే జీవితానందాన్ని అన్వేషించి ఆస్వాదించిన వ్యక్తుల్లో రామోజీరావుగారొకరు. విజేతలుగా నిలవాలనుకున్న వారికి ఆయన జీవితం ఒక వ్యక్తిత్వ వికాస పాఠ్యాంశం.

సంపాదకుడు మాతృభాషా ప్రేమికుడైతే ఎలా ఉంటుందో తెలుగు వెలుగు, బాలభారతం, విపుల, చతుర, ఆదివారం అనుబంధం, సితార వంటి పత్రికలు స్వరాభిషేకం, పాడుతాతీయగా, పంచతంత్ర కథలు వంటి ధారావాహికలు తెలియజేశాయి. అన్నదాత పత్రిక రైతుల పాలిట పంటల వరదాతగా సేవలందించింది.

వార్త యందు జగము వర్ధిల్లుచున్నదని నన్నయగారు, ప్రజకు రక్షలేదు పత్రిక లేనిచో అని నార్లవారు అంటే ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక అన్నారు కాళోజీ నారాయణరావుగారు. కలాన్ని కరవాలం చేసి సామాజిక సమస్యల మీద పోరాడితేనే ప్రజలకు మేలు జరిగేదని పదాల్ని ఫిరంగుల్లా గురిపెట్టి, వాక్యాల్ని బ్రహ్మాస్త్రంలా ప్రయోగించారు. కొత్త పోకడలతో జర్నలిజానికి మార్గదర్శకమయ్యారు. కార్టూన్లు, శీర్షికలు, ప్రత్యేక అనుబంధాలు, పిల్లలకోసం కొన్ని పేజీలు, సాహిత్యం, సినిమా, సంగీతం, పరిశోధనాత్మక కథనాలు ఇలా వైవిధ్య భరితమైన అంశాలను నడపడంలో ఆయన నిరంతర స్వాప్నికుడని, శ్రమోపాసకుడని మనకు తెలుస్తుంది.

ఈనాడు జర్నలిజం స్కూలు ద్వారా ఎంతోమందిని రచయితలుగా, ప్రతిభా పాత్రికేయులుగా మలిచారు. ఉషాకిరణ్ మూవీస్ ద్వారా ఎంతోమంది తమ నటనా కౌశలాన్ని ప్రదర్శించారు.

అక్షరానికి అహంకారానికి జరిగిన యుద్ధాల్లో కూడా ఆయనే విజేతయ్యారు. ఆయన నిశ్శబ్దంగా నిష్క్రమించే మనిషి కాదు. ప్రశ్నించటానికి, యుద్ధం చేయటానికి ఆయన అక్షరాన్ని ఆయుధంగా వాడుతారు. జర్నలిజంలో అక్షరానిదే అంతిమ విజయమని నిరూపించిన శ్రమజీవి రామోజీ. కృష్ణాజిల్లా పెదపారుపూడి నుంచి పద్మభూషణ్ వరకు ఒదిగి ఎదిగిన అక్షర యోధుడాయన.

నిత్య నవోదయ ఉషస్సులా వెలిగి నిలిచిన ఆయన యశస్సుకు నన్నయవాణి అక్షర నీరాజనాన్ని సమర్పిస్తోంది.

## వీసీ కలిసిన నింబస్ ప్రతినిధులు

నింబస్ ఆన్‌లైన్ ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ ఉపాధ్యక్షుడు, విజయ్ కుమార్ కన్నూర్ వీసీ ఆచార్య కె పద్మరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. విశ్వవిద్యాలయంతో పాటు అనుబంధ కళాశాలలకు కనీస చెల్లింపుతో ఈ- రిసోర్స్ నింబస్ సేవను విస్తరించే ప్రతిపాదనపై చర్చించారు.



## శ్రీకాంత్ మృతికి సంతాపం



ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ బీటెక్ ఈసీఈ (2023-24) చదువుతున్న శ్రీకాంత్ గతవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. యూనివర్సిటీలో శ్రీకాంత్ మృతికి సంతాప కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వీసీ ఆచార్య కె పద్మరాజు హాజరై శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తనకు శ్రీకాంత్ తండ్రి తో డ్రైవర్ గా చాలా కాలం నుండి పరిచయం ఉందని, శ్రీకాంత్ మరణ వార్త తనను దిగ్భ్రాంతి కి గురి చేసిందన్నారు. విద్యార్థులందరూ జాగ్రత్తగా ఉంటూ తల్లిదండ్రుల ఆలోచనలను, ఆకాంక్షలను నెరవేర్చాలని సూచించారు. రిజిస్టర్ ఆచార్య జి సుధాకర్ మాట్లాడుతూ నన్నయ కుటుంబం ఒక విద్యార్థిని కోల్పోవడం ఎంతో బాధాకరమని సంతాపాన్ని తెలిపారు. విశ్వవిద్యాలయ అధికారులు అధ్యాపకులు అందరూ రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రీకాంత్ మృతికి సంతాపాన్ని తెలియజేశారు.

?? పై న్యూస్ లో ఒక రౌండ్ సర్కిల్లో ఈ అబ్బాయి ఫోటోను వేయండి

## కాకినాడ క్యాంపస్‌లో యోగా దినోత్సవం



కాకినాడ రూరల్ లో గల ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎం ఎస్ ఎన్ క్యాంపస్ నందు అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ఎస్ఎస్ జాతీయ సేవా సమితి ఆధ్వర్యంలో వివిధ రకాల యోగాసనాల ద్వారా విద్యార్థులకు వాటి యొక్క ఉపయోగాలు విశదీకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆచార్య ఎస్.ప్రశాంతి శ్రీ, ప్రముఖ యోగా గురువు శ్రీ కె.మురళీకృష్ణ, యోగ ఇన్స్ట్రక్టర్ ఉష క్రాంతి , క్యాంపస్ ఫిజికల్ డైరెక్టర్ డా. ఏ. సత్యనారాయణ ఎన్ఎస్ఎస్ అధికారులు డా.ఎం శ్రీదేవి మరియు డా.హరిబాబు పాల్గొని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆచార్య ఎస్. ప్రశాంతిశ్రీ మాట్లాడుతూ యోగా అనేది మన సంస్కృతి సంప్రదాయాలను కొన్ని వేల సంవత్సరాలుగా పరిరక్షిస్తూ మన జీవనానికి అవసరమైన మానసిక శారీరక ఉల్లాసాన్ని అందించే ఒక మంచి ఔషధంగా ప్రస్తుత సమాజంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న పౌరులు, విద్యార్థులు ఈ యోగాసనాల ద్వారా వాటిని దూరం చేస్తూ మంచి ఆరోగ్యకరమైన జీవనాన్ని కొనసాగించవచ్చు అని విద్యార్థి దశలో ఉన్న చాలామంది యువతకి ఇది ఎన్నో రుగ్మతలను తొలగిస్తుంది అని ఇటువంటి యోగ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకోవడం నిజంగా హర్షదాయకం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. అజయ్ రతన్, డా. స్టీఫెన్, వరప్రసాద్, డా. గోపి, మనోజ్ దేవ, డా. విజయలక్ష్మి, శ్రీమతి రాధా మాధవి, డా. ఎస్తేరు రాణి , భవాని బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొని యోగాసనాలను అభ్యసించారు.

## గూడెం క్యాంపస్‌లో యోగా దినోత్సవం



ఆదికవి నన్నయ యూనివర్శిటీ క్యాంపస్ తాడేపల్లిగూడెం నందు 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ఎన్ఎస్ఎస్ యూనిట్ 1, 2 ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్యాంపస్ ప్రిన్సిపాల్ ఆచార్య టి. అశోక్ హాజరై ప్రతిరోజూ మన జీవన విధానంలో యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ విద్యార్థిని మరియు యోగ ట్రైనర్ గోశాల రజనీ విద్యార్థులతో యోగాసనాలు వేయించి వాటి ఉపయోగాలను తెలియచేసింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా కె వి ఎస్ ఎన్ రాజు, డా ఎస్ ప్రశాంతి ఆధ్వర్యంలో కెమిస్ట్రీ ఫిజిక్స్ ఎంబీఏ మరియు ఫార్మసీ కోర్సు కోఆర్డినేటర్ ఈ కార్యక్రమంలో పాల్గొని యోగ చేయవలసిన అవసరం గూర్చి క్లుప్తంగా తెలియచేశారు. టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ ఫ్యాకల్టీ పాల్గొని విజయవంతంగా జరిపించారు.

# ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె పద్మరాజు ను వివిధ శాఖలకు చెందిన ప్రముఖులు, విద్యావేత్తలు మర్యాదపూర్వకంగా కలిశారు...



బి.చంద్రశేఖర్ , డి.ఇ.ఇ. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ , ఇ.ఎన్.సి క్యాంప్ ఆఫీస్ ధవళేశ్వరం



పి.సూర్యప్రసాద్ , సీఈవో, పడాల చారిటబుల్ ట్రస్ట్, కాకినాడ



బీఈడీ అనుబంధ కళాశాలల యాజమాన్య నాయకులు.

## వెలుగుబంద లో యోగా దినోత్సవం



10వ అంతర్జాతీయ యోగా దినోత్సవంను ఎన్ఎస్ఎస్ యూనిట్ 3, యు సి ఎస్ టి వాలంటీర్ల దత్తత గ్రామమైన వెలుగుబందలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులైన ఎర్ర ఆగ్నేష్ ముఖ్య అతిథిగా పాల్గొని యోగ చేయడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో యోగ శిక్షకుడు మరియు ప్రోగ్రాం ఆఫీసర్ డా. లగుడు ముత్యాలనాయుడు ఆసనాలు మరియు ప్రాణాయామం చేయించారు. ఈ కార్యక్రమంలో డా.రాజ్యలక్ష్మి, డా.సుజాత మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారున్నారు.

## ఆత్మీయ వీడ్కోలు

ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎంఎస్ఎన్ క్యాంపస్ కాకినాడ నందు కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం జూనియర్ విద్యార్థులు నిర్వహించిన ఐడియు అనే సీనియర్ విద్యార్థులకు ఇచ్చిన వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా క్యాంపస్ ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. ప్రశాంతిశ్రీ అతిథులుగా డిపార్ట్మెంట్ హెచ్ వో డి డా.అజయ్ రతన్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రశాంతిశ్రీ మాట్లాడుతూ " క్యాంపస్ లో గల అన్ని డిపార్ట్మెంట్లలో డీసీఎంఎస్ అధిక విద్యార్థులు కలిగి ఎప్పుడూ ఉల్లాసంగా ఉత్సాహంగా ఉండే డిపార్ట్మెంట్ ఇలాంటి సీనియర్ విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం నిర్వహించడం ఒకరకంగా బాధ కలిగించినప్పటికీ వారు జీవితంలో ఉన్నతంగా ఉండాలి అనే సంకల్పంతో ఉత్తమపౌరులుగా మెలగాలి అని ఎప్పుడు ఈ యొక్క కళాశాలకు సంబంధించిన వారుగా క్యాంపస్ పేరు ప్రఖ్యాతలలో తమ వంతు కృషిని అందించవలసిందిగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా శ్రీరామరాజు, డా మధుబాబు, మణికంటేశ్వరరెడ్డి, మనోజ్ దేవా, డా అప్పారావు, డా శ్రీదేవి, డా ఉమారాజిత, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యారులను ఉద్దేశించి తీసిన లఘుచిత్రం మరియు నృత్య ప్రదర్శనలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.



# తెలుగు విద్యార్థుల వీడ్కోలు



విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఎంఏ తెలుగు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. తెలుగు శాఖ కోఆర్డినేటర్ డా. కెవి ఎన్ డి వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.తలారి వాసు,డా. తరపట్ల సత్యనారాయణ,డా. దొంతరాజు లక్ష్మీనరసమ్మ పాల్గొని విద్యార్థులకు స్ఫూర్తిదాయక సందేశాలను ఇచ్చారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.






## మనోవిజ్ఞాన శాస్త్ర స్వభావం - పద్ధతులు

1.చేతనత్వాన్ని పరిశీలించడానికి ఉపయోగించే పద్ధతి – అంతఃపరీక్ష
2.”మానవ ప్రవర్తనా శాస్త్రమే మనోవిజ్ఞాన శాస్త్రం” నిర్వచనం – పిల్స్ బరి
3.”మనోవిజ్ఞాన శాస్త్రం మొదట తన ఆత్మను తర్వాత మనసును చివరికి చేతనత్వాన్ని కూడా పోగొట్టుకుని ప్రస్తుతం ప్రవర్తనను మాత్రమే నిలుపుకుంది” – ఉడ్ వర్త్
4.నిష్క్రియాత్మక మనస్సు – టాబ్యులారసా
5.ఉద్దీపన – ప్రయోజ్యుని ప్రతిస్పందన
6.ఉపాధ్యాయుడు సినిమాలు విద్యార్థుల నైతిక ప్రవర్తన పై ఎలాంటి ప్రభావం చూపిస్తాయో తెలుసుకోవాలనుకున్నారు. ఇందులో పరతంత్రచరం – నైతిక ప్రవర్తన
7.దీపాన్ని వెలిగిస్తూ చీకటి గురించి వర్ణించడమనే అధ్యయన పద్ధతికి సంబంధించిన విమర్శ – అంతఃపరీక్షణ
8.ఉంటూ మనోవిజ్ఞాన శాస్త్ర ప్రయోగశాలను స్థాపించింది – 1879
9.మనోవిజ్ఞాన శాస్త్ర సూత్రాలను, సిద్ధాంతాలను విద్యారంగంలో అన్వయించడమే విద్యా మనోవిజ్ఞాన శాస్త్రం – కొలెస్నిక్
10.పుట్టుక నుండి వృద్ధాప్యం వరకు ఒక వ్యక్తి అనుభవాలను వర్ణించి,వివరించే శాస్త్రమే విద్యా మనోవిజ్ఞాన శాస్త్రం – క్రో అండ్ క్రో
11.విద్యను మనోవిజ్ఞాన పరంగా మార్చాలని చెప్పింది – పెస్టాలజీ
12.చేపల ప్రవర్తనను అక్వేరియంలో పరిశీలించటం – నియంత్రిత పరిశీలన
13.ప్రయోగ పద్ధతిలో చివరి సోపానం – సామాన్యీకరించటం
14.”సాంఘిక మితి సాధనాలు” గురించి తెలిపే శాస్త్రవేత్త – జే.ఎల్.మొరినో
15.విద్య అనేది వ్యక్తిలోని మంచిని బయటకు తేవటానికి చేసే ప్రయత్నమని అభిప్రాయపడినది – ప్లేటో
16.ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ అవసరమన్నది – పెస్టాలజీ
17.పాఠశాల చిన్న మోతాదు సమాజం అన్నది – జాన్ డ్యూయీ
18.చైల్డ్ నేచర్ అండ్ యాక్టివిటీ ఇన్స్టిట్యూట్ అనే పాఠశాలను స్థాపించింది – ఫ్రొబెల్
19.ద ప్రిన్సిపుల్స్ ఆఫ్ సైకాలజీ గ్రంథకర్త – విలియం జేమ్స్
20.యాన్ ఇంటర్ప్రిటేషన్ ఆఫ్ డ్రీమ్స్ (స్వప్న విశ్లేషణము) గ్రంథకర్త – ఫ్రాయిడ్

డా. ఎమ్.గోపాలకృష్ణ,
విద్యావిభాగం,నన్నయ విశ్వవిద్యాలయం

## మానసికోల్లాసానికి యోగ సరైన ఔషధం




మనం ఒక కాయిన్ ని తీసుకున్నప్పుడు అది చెల్లుబాటు అవ్వాలంటే దానికి అచ్చు మరియు బొమ్మ ఉండాలి. అలాగే మనిషి పరిపూర్ణ వ్యక్తిత్వం సాధించాలంటే శరీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం అవసరం. భౌతికంగా దృఢంగా ఉండటానికి, మానసికంగా ఉల్లాసంగా జీవించటానికి ఈ రెండిటి కలయికతో సంపూర్ణ వ్యక్తిత్వం సాధించడానికి యోగా సరియైన మార్గం. యోగ చేయటం ద్వారా భౌతికంగా మంచి ఫిట్నెస్ ని సాధించవచ్చును అలాగే మానసికంగా మన ఆలోచన విధానాన్ని క్రమబద్ధీకరించుకోవచ్చును. మానసికంగా దృఢంగా ఉండాలంటే సరియైన ఆలోచన విధానం అనేది అవసరం. మానసిక ఉల్లాసం అన్నిటికంటే అత్యుత్తమమైనది, మానసిక ఉల్లాసం మనం ఆలోచించే ఆలోచన విధానం పై ఆధారపడి ఉంటుంది. మన ఆలోచనలు మన భావనలపై ఆధారపడి ఉంటుంది, అందుకే ప్రపంచాన్ని జయించడం కంటే ముందుగా మనల్ని మనం జయించుకోవాలి మన ఆలోచన విధానం మార్చుకోవడం ద్వారానే ఇది సాధ్యం. ప్రముఖ మానసిక శాస్త్రవేత్త నార్మన్ విన్సెంట్ పీల్ అంటాడు “ఆలోచనలు అనేవి నిరంతరం మన మనసునుండి ఉద్భవిస్తూనే ఉంటాయి అయితే అవి మనపై ఒత్తిడిని పెంచరాదు” , మన తలపై నుండి అనేక పక్షులు ఎగరవచ్చు కానీ మన తలపై అవి గూడు పెట్టనివ్వకూడదు. మన ఆలోచనల్ని మనం యోగా ద్వారా అడ్డుకట్ట వేయవచ్చును, మనం ఏమై ఉన్నామో అది మనం ఆలోచించే ఆలోచన విధానం వల్లే. విలియం జేమ్స్ అనే అమెరికన్ మనస్తత్వవేత్త “భావనలు వెన్నంటే చర్యలు వస్తాయి, కానీ నిజం చెప్పాలంటే భావనలు చర్యలు కలిసే ఉంటాయి” అందుచేత మన శక్తిని ప్రత్యక్షంగా అదుపులో పెట్టగల చర్యలని క్రమబద్ధం చేయడం ద్వారా మనం అదుపులో లేని భావాలని పరోక్షంగా క్రమబద్ధం చేయగలం అంటాడు. భావనలను మార్చలేనప్పుడు మనం చర్యలను మార్చవచ్చును. భావనలు అనేవి మనసుకు చెందిన ఆలోచనలు, చర్యలు భౌతిక చర్యలకు సంబంధించినవి. ఒకదానిని మనం నియంత్రలో లేనప్పుడు రెండో దాని ద్వారా మొదటిదానిని నియంత్రించవచ్చును, ఉదాహరణకు మన మనసు బాధగా దిగులుగా ఉన్నప్పుడు మన భావనలను మనం నియంత్రించలేం కానీ క్రియలు ద్వారా దీన్ని నియంత్రించవచ్చు ఎలా అంటే లేచి ఓ కూని రాగం తీస్తూ రెండు అడుగులు ఉత్సాహంగా ముందుకు వేస్తే మనం ఆలోచన విధానాన్ని క్రియలు ద్వారా నియంత్రించవచ్చును. కాయిన్ కి అచ్చు బొమ్మలాగే భావనలు క్రియలు ఒకదానికొకటి అనుసంధానమై ఉంటాయి. యోగ ద్వారా వీటిని సాదించ వచ్చును.

చివరిగా “శరీరము మనసు వేరు వేరు కాదు వాటికి విడివిడిగా వైద్యం చేయకూడదు” అన్నాడు ప్లేటో, శరీరానికి మనసుకి ఒకే వైద్యం యోగా ద్వారానే సాధ్యం.

డా.కారుమంచి ఎఫ్రాయిముబాబు
భౌతిక శాస్త్ర విభాగం
తాడేపల్లిగూడెం క్యాంపస్

## జీవితం!

ఒక మనిషి జీవితం చాలా విలువైనది
జీవితం అన్నింటినీ పరిచయం చేస్తుంది.
కడుపునిండా తిని ఖాళీగా కూర్చొనే రోజులను,
తినడానికి టైమ్ కూడా దొరకని రోజులను,
నిద్రపట్టని రాత్రులను,నిద్రలేని రాత్రులను,
ఘోరమైన ఓటమిని,అలాగే ఘనమైన గెలుపుని కూడా
పరిచయం చేస్తుంది.
ఆకాశానికి ఎక్కించే అభిమానాన్ని, పాతాళానికి తొక్కే
మోసాన్ని పరిచయం చేస్తుంది.
బాధలో తోడుగా ఉండే బందువులను, అవసరానికి
పట్టించుకోని బంధువులను పరిచయం చేస్తుంది.
వంగి వంగి దండాలు పెట్టించుకొనే అధికారాన్నీ,ఎవరి
కంటికి కనిపించని దీనావస్థని...
అన్నింటినీ పరిచయం చేస్తుంది
ఎందుకంటే కలలు నీవి,కష్టం నీది,తలిచేది నువ్వు..తలపడేది
నువ్వే..
జీవితంలో ఏది ఎప్పుడు రావాలో అప్పుడే వస్తుంది..ఇందులో
దేన్నీ నువ్వు అపలేవు
నీకు నచ్చిన నచ్చకపోయినా వీటన్నింటినీ జీవితంలో నువ్వు
ఎదుర్కోవలసిందే..!!

బి.సుశాంత్ కుమార్



ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in